త్వరగా జాతీయ రహదారుల నిర్మాణం

- డ్రైపోర్టు-బందర్ పోర్టు మధ్య హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వే
- ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సీఎం రేవంత్ వినతి
- సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని హామీ

సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎన్‌హెచ్‌ఏఐ అధికారి

హైదరాబాద్, జూలై 9 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులను కోరారు. ఈ రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని, ఏవైనా ఆటంకాలు ఉంటే వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో ఏర్పాటుచేసే డ్రైపోర్టును ఏపీలోని బందర్ పోర్టుతో అనుసంధానించేందుకు హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ ఉన్నతాధికారులు మంగళవారం రేవంత్‌రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ చేపడుతున్న రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణతోపాటు పలు ఇతర ఇబ్బందులను వివరించారు. దీంతో ఈ సమస్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని సీఎం చెప్పారు. హైదరాబాద్-మన్నెగూడ రహదారి కాంట్రాక్టు సంస్థతో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకొని త్వరగా నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులతోపాటు హైదరాబాద్-కల్వకుర్తి జాతీయ రహదారి నిర్మాణ పనులను వెంటనే మొదలు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఏపీ చేస్తున్న ప్రయత్నాలను ఎన్‌హెచ్‌ఏఐ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్‌ఆర్) నిర్మాణానికి సహకరించాలని కోరారు. 'భారత్‌మాల' పథకం కింద ట్రిపుల్‌ఆర్ నిర్మాణాన్ని చేపట్టాలని ఇటీవల ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తుచేశారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, ట్రిపుల్‌ఆర్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణంపై ప్రతివారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీంను ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టుల సభ్యుడు అనిల్ దరి, ఆర్‌అండ్‌బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఏఐ అధికారుల విన్నపాలు

- మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ (ఎన్‌హెచ్-163జీ) కారిడార్ నిర్మాణానికి భూములను అప్పగించాలి.
- ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల మధ్య ఎన్‌హెచ్-63 నిర్మాణానికి అవసరమైన భూములపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి.
- వరంగల్-కరీంనగర్ (ఎన్‌హెచ్-563) రహదారి నిర్మాణానికి చెరువు మట్టి, ఫ్లైయాష్ సేకరించాలి.
- కాళ్లకల్-గుండ్లపోచంపల్లి రహదారి విస్తరణకు భూసేకరణ జరపాలి.
- జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి విద్యుత్తు సంస్థలతో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలి.
- ఖమ్మం-దేవరపల్లి, ఖమ్మం-కోదాడ రహదారుల నిర్మాణానికి పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలి.

- ఊడల మర్రికి పునర్జీవం

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్‌లోని సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంతంలో భారీ ఊడల మర్రికి వందల ఏండ్ల చరిత్ర ఉంది. జూన్ 4న వీచిన ఈదురుగాలులకు నేలకూలింది. దానికి ప్రాణం పోయాలని భావించిన గ్రామస్థులు, నాయకులు మంగళవారం ఊడల మర్రిని తిరిగి యథాస్థానంలో నాటించారు. - సిరిసిల్ల రూరల్

తెలంగాణలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 9 (నమస్తే తెలంగాణ): నైపుణ్యం గల వారికి ఉద్యోగావకాశాలను కల్పించేందుకు తెలంగాణ ఐటీ శాఖ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ(డీఈఈటీ) పేరుతో ఒక వేదికను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ సహకారంతో 16న టీహబ్‌లో ఐటీ కంపెనీల మానవవనరుల విభాగం డైరెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ తెలిపారు.

వైమానిక దళంలో అగ్నివీర్లకు ఆహ్వానం

హైదరాబాద్, జూలై 9 (నమస్తే తెలంగాణ): ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో అగ్నివీర్ల నియామకానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భారత రక్షణశాఖ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. 8 నుంచే https://agnipathvayu.cdac.inలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించింది. ఈ నెల 28 వరకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తామని తెలిపింది. వివరాలకు 040-27753500కు కాల్, co. 12asc-ap@gov.inకి మెయిల్ చేయాలని కోరింది.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాల్సిందే

- సీఎం రేవంత్‌రెడ్డిని వదిలిపెట్టేది లేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కిషన్‌రెడ్డి

చిక్కడపల్లి, జూలై 9: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు సీఎం రేవంత్‌రెడ్డిని విడిచి పెట్టేది లేదని కేంద్ర బొగ్గు, గనులు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి హెచ్చరించారు. బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నాను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దోపిడీ చేస్తున్నదని, రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడు నెలల్లో వేల కోట్లు అప్పులు చేశారని, ఉద్యోగుల జీతాలు ఇవ్వలేవని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు, రైతులకు రూ.15వేల రైతుభరోసా, మహిళలకు నెలకు 2500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నాలో బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ, ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, కార్పొరేటర్లు రచణశ్రీ, ఉమ రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఏపీ క్యాడర్‌కు ఐపీఎస్ సుబ్బారాయుడు

హైదరాబాద్, జూలై 9 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్(2013) అధికారి సుబ్బారాయుడు ఇంటర్ క్యాడర్ డిప్యూటేషన్‌పై ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తున్నారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వ అండర్ సెక్రటరీ సంజీవ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లపాటు ఇంటర్ క్యాడర్ డిప్యూటేషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేస్తూ వెంటనే రిలీవ్ చేయాలని ఉత్తర్వుల్లో తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. గత నెల 17న జరిగిన ఐపీఎస్‌ల బదిలీల్లో సుబ్బారాయుడిని డీజీపీ ఆఫీస్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు ఓఎస్డీగా చేసిన సుబ్బారాయుడు.. వారి కుటుంబానికి దగ్గరైనట్టు తెలిసింది. చంద్రబాబు మళ్లీ సీఎం కావడంతో.. సుబ్బారాయుడిని ఇంటర్ క్యాడర్ డిప్యూటేషన్‌పై ఆంధ్రాకు పంపాలని ఏపీ సీఎంవో కార్యాలయం కోరడంతో.. కేంద్ర హోంశాఖ అనుమతి ఇచ్చింది. సుబ్బారాయుడిని తిరుపతి ఎస్పీగా నియమించే అవకాశం ఉందని సమాచారం.

2023 బ్యాచ్ సీనియర్ రెసిడెంట్లకు ఊరట

హైదరాబాద్, జూలై 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని 2023 బ్యాచ్ సీనియర్ రెసిడెంట్లకు ప్రభుత్వం ఊరట కల్పించింది. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల్లో వారికి కూడా అర్హత కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 5తో 2023 బ్యాచ్ సీనియర్ రెసిడెంట్ల కోర్సు ముగుస్తుంది. ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల్లో తమకు కూడా అవకాశం కల్పించాలని సీనియర్ రెసిడెంట్లు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. కమిటీ సిఫార్సుల మేరకు వారికి అర్హత కల్పిస్తూ ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. అయితే ఇది ఈ ఒక్కసారికి మాత్రమే అని ఉత్తర్వుల్లో స్పష్టంచేసింది.

డాక్టర్ పాత్రోకు 'నేషనల్ జియోసైన్స్'

డాక్టర్ పాత్రో

ఉప్పల్, జూలై 9: ఉప్పల్‌లోని జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ(ఎన్‌జీఆర్ఐ)లో ముఖ్యశాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ బి ప్రశాంత కె పాత్రో ప్రతిష్ఠాత్మకమైన జాతీయ భూవిజ్ఞాన పురస్కారం-2023కి ఎంపికయ్యారు. భూభౌతిక శాస్త్రం, అప్లైడ్ భూభౌతిక శాస్త్ర రంగాల్లో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ నేషనల్ జియోసైన్స్ అవార్డును అందించింది. ఇటీవల డాక్టర్ పాత్రో పలు పరిశోధనలు చేశారు. మాగ్నెటో టెల్లూరిక్ రెస్పాన్స్ ఫంక్షన్లను మెరుగ్గా అర్థం చేసుకోవడానికి కొత్త 3-డీ ఇన్వర్షన్ సాంకేతికతలను కూడా అభివృద్ధి చేస్తున్నారు. పలువురు శాస్త్రవేత్తలు డాక్టర్ పాత్రోను అభినందించారు.

నకిలీ విత్తన విక్రేతలపై చర్యలేవి?

రేవంత్ పిల్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, జూలై 9 (నమస్తే తెలంగాణ): నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న కంపెనీలు, సంస్థలపై చేపడుతున్న చర్యలేమిటో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోతున్నారని, వారికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి 2016లో ఎమ్మెల్యే హోదాలో దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు మంగళవారం ఈ నోటీసులు జారీ చేసింది. నకిలీ విత్తన వ్యాపారుల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్ కుమార్ ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

'మహేశ్వర' అప్పీలు తిరస్కరణ చెల్లదు

పునఃపరిశీలన జరపాలని కేంద్రానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జూలై 9 (నమస్తే తెలంగాణ): పీజీ కోర్సుల అనుమతిని రద్దు చేయడంపై మహేశ్వర మెడికల్ కాలేజీ దాఖలు చేసిన రెండో అప్పీలును కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఆ అప్పీలును ఏకపక్షంగా తిరస్కరించడం చెల్లదని, కేంద్ర నిర్ణయం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నదని జస్టిస్ సూరేపల్లి నంద స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఆ అప్పీలును పునఃపరిశీలించాలని, మహేశ్వర మెడికల్ కాలేజీ వాదనలను పరిగణనలోకి తీసుకుని చట్టప్రకారం నిర్ణయాన్ని వెల్లడించాలని కేంద్రాన్ని ఆదేశించారు.

హైకోర్టుకు వచ్చి వివరణ ఇవ్వండి

కోర్టు ధిక్కార కేసులో కలెక్టర్, ఆర్డీవోలకు నోటీసులు

హైదరాబాద్, జూలై 9 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం సేకరించిన భూమికి పరిహారం చెల్లించాలన్న ఆదేశాలను అమలు చేయని అధికారులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించి ఎందుకు చర్యలు తీసుకోరాదో చెప్పాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, భువనగిరి ఆర్డీవో, తుర్కపల్లి ఎంపీడీవో, ఎమ్మార్వోలను జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి నిలదీశారు. ఈ వ్యవహారంపై ఆగస్టు 8న వ్యక్తిగతంగా హైకోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని వారికి నోటీసులు జారీ చేశారు. తుర్కపల్లి మండలం గోపాలపల్లిలో వాటర్ ట్యాంకు, పాఠశాల, బస్టాండ్ నిర్మాణం కోసం సేకరించిన భూమి యజమానికి పరిహారం చెల్లించాలని 2022 ఆగస్టులో హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను అమలు చేయకపోవడంతో వారికి ఈ నోటీసులు జారీ అయ్యాయి.

रजिस्ट्री सं. डी.एल.- 33004/99 | రిజిస్టర్ నం. డి.ఎల్ -33004/99

भारत का राजपत्र

భారత రాజపత్రం

सी.जी.-डी.एल.-अ.-15062024-254732
సిజి-డిఎల్-ఇ 15062024-254732
असाधारण
విశేష పత్రం
भाग II—खण्ड 3—उप-खण्ड (ii)
పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)
प्राजधकार से प्रकाजित
అధికారిక ప్రకటన

सं. 2175] नई दिल्ली, बृहस्पजतवार, जून 13, 2024/ज्येष्ठ 23, 1946
నం. 2175) న్యూ ఢిల్లీ, గురువారం, జూన్ 13, 2024/జ్యేష్ఠ 23, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

ప్రకటన

న్యూ ఢిల్లీ, 13 జూన్, 2024

S.O.2282(E)-జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3Aలోని సబ్-సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగానిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో (నిజామాబాద్ రోడ్డు, కోరుట్ల, తెలంగాణ-505326) తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 69.300 నుండి కి.మీ. 86.040 వరకు భూమి విస్తరణలో ఎన్‌హెచ్ 63 యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/ పేవ్డ్ షోల్డర్‌తో రెండు లేన్లు/ ఫోర్ లేనింగ్ మొ.వి) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థము కావలసియున్నదని సంతృప్తి చెందిన తరువాత సదరు భూమిని సేకరించాలనే ఉద్దేశాన్ని ఇందుమూలముగా ప్రకటిస్తోంది.

పేర్కొన్న భూమిపై ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా, అధికారిక గెజిట్‌లో ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు సదరు చట్టంలోని సెక్షన్ 3సిలోని సబ్-సెక్షన్(1) క్రింద పైన తెలిపిన ఉద్దేశానికి సదరు భూమి వినియోగానికి అభ్యంతరాన్ని తెలపవచ్చును.

అట్టి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అనగా **రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మరియు భూ సేకరణ కొరకు సమర్థ ప్రాధికారి (CALA) NHAI**, కోరుట్ల జగిత్యాల జిల్లా, తెలంగాణ వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలు తెలియజేయవలెను మరియు సమర్థ ప్రాధికారి అభ్యంతరము తెలిపే వ్యక్తికి స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి అభ్యంతరాలు విచారించిన తరువాత మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత అభ్యంతరాలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీ చేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్-సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారిచే ఇవ్వబడే ఏ ఉత్తర్వు అయినా తుదిగా వుంటుంది. ఈ ప్రకటన పరిధిలో కవర్ చేయబడే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ఆసక్తిగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 55 నుండి కి.మీ. 69.25 వరకు (RJX9+Q73 నిజామాబాద్ రోడ్డు, ఎస్ఆర్ఎస్‌పి క్యాంప్, మెట్‌పల్లి, తెలంగాణ-505325) భూమి విస్తీర్ణముతో ఎన్‌హెచ్-63లో ఉన్న కట్టడాలతో లేదా కట్టదాలు లేకుండా సేకరించవలసిన భూమి సంక్షిప్త వివరణ.

ఇంగ్లీష్ మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి

జిల్లా: జగిత్యాల
పబ్లికేషన్ తేది: 13-06-2024
[F. No. NHAI/PIU/MNCL/AJM/2022/3a-01/3A2]
అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ

https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/revamp/showfile.cshtml?TAB=bGFfVGhyZWVBX2ZpbGVz&fk=bm90aWZpY2F0aW9uX2lk&fkid=Njg1MjE=&EncHid=964555177

రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్,
మరియు సమర్థ ప్రాధికారి భూ సేకరణ, (CALA), NHAI, కోరుట్ల (ఎన్‌హెచ్-63)

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)
తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం
సాయిరంగ70 ఎంఎం ఎ/సి - మియాపూర్

ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎంక్యూబ్ - అత్తాపూర్
ఏషియన్‌రాధిక - కాప్రా
జెపి ఎ/సి - చందానగర్
షా కాంప్లెక్స్ - చింతల్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎం.జె.ఆర్ - నారపల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి (4DX తెలుగు)
PVR గలేరియా - పంజాగుట్ట
ఏఏఏ ఎ/సి - అమీర్‌పేట్
PVR ఎర్రమంజిల్ (4DX తెలుగు)
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
లులు మాల్ - కూకట్‌పల్లి
CCPL - మల్కాజ్‌గిరి
డి.ఎస్.ఎల్ - ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్
సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
ఐనాక్స్ - బంజారాహిల్స్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
ఎం.పి.మాల్ - కాచిగూడ
సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
అశోక ఎ/సి - వై.జంక్షన్
ఎఎంఆర్ - మౌలాలి
ప్లాటినమ్ - అమీర్‌పేట్
ప్లాటినమ్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
సినీ స్క్వేర్ - ఉప్పల్
టివోలి ఎ/సి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
జిపిఆర్ - కూకట్‌పల్లి

అంజలి 70 ఎంఎం ఏ/సి- సికింద్రాబాద్
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఏ/సి- బోరబండ
సాయిరాం 70 ఎంఎం ఏ/సి- మల్కాజిగిరి
SVC ఈశ్వర్ 70 ఎంఎం ఏ/సి- అత్తాపూర్
SVC సంగీత 70 ఎంఎం ఏ/సి- ఆర్.సి.పురం
శ్రీరాములు 70 ఎంఎం ఏ/సి- మూసాపేట
శివశక్తి 70 ఎంఎం ఏ/సి- కాప్రా
SVC లక్ష్మీ 70 ఎంఎం ఏ/సి- కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎంఎం ఏ/సి- బాలాపూర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
సంపూర్ణ 70 ఎంఎం ఏ/సి- వనస్థలిపురం
సన్షేషన్‌సన్‌షైన్- ఖైరతాబాద్
స్వప్న 70 ఎంఎం ఏ/సి- కాటేదాన్
సాయిపూజ 70 ఎంఎం ఏ/సి- సూరారం
రంగ 70 ఎంఎం ఏ/సి- జీడిమెట్ల
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఏ/సి- మాదాపూర్
లక్ష్మీకళా -మూసాపేట్
వివిఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఏ/సి- చిలకలగూడ
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఏ/సి- ఉప్పల్
శ్రీలక్ష్మి కళామందిర్ 70 ఎంఎం ఏ/సి- అల్వాల్
శ్రీప్రేమ 70 ఎంఎం ఏ/సి- తుక్కుగూడ
తాక్షూరి 70 ఎంఎం ఏ/సి- ఇసిఐఎల్
శ్రీకృష్ణ 70 ఎంఎం ఏ/సి- అలియాబాద్
శివరంజిని 70 ఎంఎం ఏ/సి- ఇస్నాపూర్
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- తూప్రాన్
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- గుమ్మడిదల
సంతోష్ 70 ఎంఎం ఏ/సి- ఇబ్రహీంపట్నం

హిందీ వెర్షన్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 ఎంఎం ఏ/సి-అబిడ్స్
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
అపర్ణ సినిమాస్-నల్లగండ్ల

తమిళ్ వెర్షన్
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
ఎఎంఆర్ - మౌలాలి
ఏషియన్‌రాధిక - కాప్రా

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS LLP

ఓం
తగ్గించబడిన టికెట్ ధరలతో చూసి ఆనందించండి :
సింగిల్ స్క్రీన్స్ : 175/-,110/-, 50/-, మల్టిప్లెక్స్ : 295/- 350/-
UNANIMOUS EPIC BLOCKBUSTER

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ 70 - కాచిగూడ(2డి తెలుగు) 10.45,2.15,5.45,9.15

మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.00,2.15,2.30,6.15,9.20,9.30
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
సాయిరంగ - మియాపూర్
విజేత ఎ/సి - బోరబండ
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
వైజయంతి - నాచారం
సూపర్ ఎ/సి - బాలాపూర్
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
అలంకార్ - లంగర్‌హౌస్
సాయిపూజ ఎ/సి - సూరారం
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
తాక్షూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
11.15,2.30,6.00,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
MRR సాయిరాం - పోచంపల్లి
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
శ్రీకృష్ణ ఎ/సి - హోలియాబాద్
వెంకటసాయి ఎ/సి - కీసర
రాఘవేంద్ర - బీబీనగర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
వెంకటేశ్వర - గుమ్మడిదల

సెన్సేషన్ - ఖైరతాబాద్ (3డి హిందీ)11.00,2.30,6.30,10.00
రామకృష్ణ 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ (3డి హిందీ)

3డి తెలుగు వెర్షన్
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
జగదాంబ - ఘట్‌కేసర్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
సెన్సేషన్ సినిమాస్ - ఖైరతాబాద్
తెలుగు 3డి: 11.00,2.30,6.00,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్

ఏఎంబి - గచ్చిబౌలి 7.40,8.00 8.05,8.15,8.35,11.15,11.35,11.45,2.50,3.05,3.20,3.25, 6.25, 6.45,6.55,10.00,10.15,10.20,10.35 (హిందీ 3డి) 10.30 (హిందీ 2డి) 12.05, 7.10 (తెలుగు 3D) 11.50,3.40,7.00
ఏఏఏ - అమీర్‌పేట్ 9.45,11.30 12.05,3.00,3.20,3.35,6.307.10,10.15,10.40 (హిందీ 2D) 11.25, 2.55, 6.35,10.05 (తెలుగు 3D) 1.20,6.50,10.20
సినీప్లానెట్ - కొంపల్లి 10.05 10.20,12.10,12.20,3.40,4.10, 7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.50,10.40 (తెలుగు 3D) 10.25
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,11.15,2.00,6.00,6.15 9.00,9.15 (తెలుగు 3D) 6.15
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.05,10.20,12.10,12.10,3.40 4.10,7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.30,10.40 (తెలుగు 3D) 10.30,10.20PM
రాధిక - కాప్రా 10.20,12.15 12.45,3.30,3.40,7.00,7.30,10.30 (తెలుగు 3D) 3.40,7.15,10.45
జెపి - చందానగర్ 10.10,10.20 12.40,1.00,3.35,3.50,4.00,6.50,7.00 7.20,10.10,10.35,10.45(తెలుగు 3D) 1.10,7.35 (హిందీ 2D) 4.10,10.25
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,11.30 2.15,6.15,6.30,9.15,9.30 (తెలుగు 3D) 2.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25 10.40,1.00,1.20,1.40,3.50,4.10,4.25 7.00,7.10,7.30,10.25,10.35,10.45 (తెలుగు 3D) 12.50,7.20,10.30
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.15 10.30,12.20,12.30,12.50,3.20 3.30,7.20,7.30,10.30,10.40 (తెలుగు 3D) 12.40,3.50, 7.30,10.20 (హిందీ 2D) 6.50,10.20PM
ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ (తెలుగు 3డి) 10.00,10.50,12.25, 4.55,7.15,7.15,10.00,10.30, 10.40 (తెలుగు 2డి) 9.00,9.00, 10.30,12.20,2.05,3.40,3.50, 7.00,10.20 (హిందీ 2డి) 10.25, 1.50,3.40,7.00,10.20PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 3డి) 11.45,3.30,7.15, 11.00 (తెలుగు 2డి) 10.45,2.30,6.15, 10.00 (హిందీ) 4.25,10.30PM
PVR సెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 3డి) 11.45,3.30,7.15,11.00 (తెలుగు 2డి) 11.00,11.15,2.45,6.00,6.30 9.45,10.15 (హిందీ 2డి) 12.05,7.00,10.45
PVR ఇనార్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ (తెలుగు 3డి) 10.00,1.20,3.30,4.15, 7.15,7.25,11.10 (తెలుగు 2డి) 10.00,10.30,1.45,4.45,7.35, 10.40 (హిందీ 2డి) 12.45,11.20
PVR నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి (తెలుగు 3డి) 10.00,11.00,2.45, 3.50,6.30,7.35,10.15,11.20 (తెలుగు 2డి) 10.00,10.20,10.40, 11.15,12.50,3.00,4.35,6.45, 7.05,10.30,10.50,11.20 (హిందీ) 12.05,7.35 (తమిళ్) 3.50PM
PVR నెక్ట్స్ గలేరియా ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 3డి) 9.40,10.00,1.10,1.20, 4.05,7.15,7.25,11.00,11.10 (తెలుగు 2డి) 9.20,10.40,1.05, 4.30,7.35,11.20(హిందీ)10.20,12.45
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ (4DX తెలుగు) (తెలుగు 3డి) 11.25,3.10,3.40,6.55, 7.25,10.40 (తెలుగు 2డి) 9.15, 9.45,11.45,1.00,4.45,6.15 6.45,10.00,10.30,11.00 (హిందీ 2డి) 4.05,11.00PM
PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ (తెలుగు 3డి) 9.35,1.20,4.15, 7.25,11.10 (తెలుగు 2డి) 10.00, 10.30,1.45,3.30,4.45,7.15, 11.00 (హిందీ 2డి) 12.45,11.20PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.35,11.45,3.35, 4.05,7.00,7.15,10.45,11.00 (తెలుగు 2డి) 10.00,1.45,10.30PM
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ (తెలుగు 3డి) 11.00,2.45,6.30,10.15 (తెలుగు 2డి) 9.20,10.15,1.05,4.30, 7.15,11.00 (హిందీ 2డి) 12.45PM
PVR ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.00,1.45,3.20,7.05, 10.50 (తెలుగు 2డి) 9.15,11.00, 1.00,4.20,7.15,10.25,11.00PM
PVR పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ (తెలుగు 3డి) 10.00,1.45,4.00,5.30, 9.15 (తెలుగు 2డి) 11.00, 11.45,2.45, 3.30,6.30,7.15,10.15,11.00PM
లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 9.00,12.25,4.00,7.35,11.10 (తెలుగు 3డి): 9.45,1.55,3.20,6.55, 10.30 (హిందీ 3డి) 10.30,7.40,11.15
CCPL - మల్కాజ్‌గిరి 9.00,12.25 1.20,4.00,7.15,10.10,11.10(తెలుగు 3డి)1.10,3.35,7.10,10.45 (హిందీ 2డి) 10.30,4.15,11.00 (హిందీ 3డి) 6.15
డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 9.00 12.25,1.55,4.00,7.35,11.10 (తెలుగు 3డి)10.00,2.15,3.35, 7.10,10.45,(హిందీ 2డి) 9.20, 10.30,12.45,7.20 (హిందీ 3డి) 10.25
మంత్రామాల్ - అత్తాపూర్ 9.00 12.25,4.00,7.35,11.10 (తెలుగు 3డి) 10.00,1.25,4.25,7.10, 10.45 (హిందీ 2డి) 4.15,11.00 (హిందీ 3డి) 9.15,10.30,12.40,6.35,10.10
సుధ - శాలిబండ 10.00 2.20,7.20,10.55 (తెలుగు 3డి) 9.00,12.25,4.00,7.35,11.10 (హిందీ 3డి) 9.10,12.35, 4.10, 7.45,11.20 (హిందీ 2డి) 3.45
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ (తెలుగు 3డి) 10.45,1.30,2.30,6.15, 11.00 (తెలుగు 2డి) 11.15, 11.45,3.30,5.00,7.15,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ (తెలుగు 3డి) 10.45,2.30,6.15,9.15, 10.00 (తెలుగు 2డి) 11.15,11.45, 7.30,5.00,7.15,11.00PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ (తెలుగు 3డి)10.45,2.30,6.15, 9.15, 10.00 (తెలుగు 2డి) 11.15,11.45, 3.30,5.00,7.15,11.00PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 3డి) 10.45,1.15,2.30, 6.15,9.15,10.00 (తెలుగు 2డి) 11.45,3.30,7.15,11.00PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ (తెలుగు 3డి) 10.45,1.15,2.30,6.15,9.15, 10.00 (తెలుగు 2డి) 11.45,3.30,7.15,11.00
ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 2డి) 10.15,10.50,2.30, 3.30,6.15,7.15,10.00,10.40,11.00 (తెలుగు 3డి) 12.45, 6.50,(హిందీ 2డి) 11.00,7.00
జి.ఎస్.ఎమ్ ఎ/సి - మదీనాగూడ (తెలుగు 2డి) 10.00,10.45,11.15, 1.45,2.30,3.00,5.30,6.15,6.45, 9.15,10.00,10.30 (తెలుగు 3డి) 11.35,3.20,7.00,10.50 (హిందీ 2డి) 11.40,5.45,9.30PM
ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ (తెలుగు 2డి) 10.30,2.15,4.35,6.45, 10.30 (తెలుగు 3డి) 3.00 (హిందీ 2డి) 10.45,2.30,6.15,10.00PM
సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ (తెలుగు 2డి) 10.15,11.15,2.00,3.00, 5.45,6.45,9.30,10.30(తెలుగు 3డి) 10.45,2.30,6.15,10.00 (హిందీ 2డి) 11.35,6.35,10.10PM
అశోక మాల్ ఎ/సి - వై.జంక్షన్ (తెలుగు 2డి) 10.00,11.25,1.45,2.30, 3.10,5.30,6.15,7.00,9.15,10.00,10.40
ఎఎంఆర్ - మౌలాలి (తెలుగు 2డి) 7.15,8.30,10.45,2.15,3.30,5.45, 9.15,10.30 (తెలుగు 3డి) 8.15, 9.15,10.00, 11.45,12.45,1.30,3.15,4.15,5.00 6.45,7.45,8.30,10.15,11.15,11.55 (హిందీ 2డి) 12.00,7.00PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ (తెలుగు 2డి) 8.00,11.30,3.00,6.00, 10.00(తెలుగు 3డి) 10.00, 12.00, 3.30,7.00,9.00,10.30(హిందీ 2డి) 9.00,12.30,4.00,7.30,10.55
ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 2డి) 9.00,4.00,10.00,10.55 (తెలుగు 3డి) 11.00,2.30,6.00, 9.30 (హిందీ 2డి) 9.30,7.30 (హిందీ 3డి) 12.15,3.45,7.15,10.45
స్కై మాల్ ఎ/సి - సనత్‌నగర్ (తెలుగు 2డి) 8.30,3.30,10.30 (తెలుగు 3డి) 9.00,12.30,3.30,4.00 7.30,9.00,10.55(హిందీ 2డి) 12.00,7.00
సినీ స్క్వేర్- ఉప్పల్ 10.00,10.10, 12.15,12.30,1.00,3.45,4.20,7.00 7.15,7.30,10.20,10.30 (హిందీ 2డి) 3.40,10.30 (తెలుగు 3D) 12.30,3.30,6.50,10.10
లక్ష్మీకళ - మూసాపేట్ 10.50,11.15, 2.15,2.30,2.45,6.10,6.20,9.40,9.50 10.10 (తెలుగు 3D) 11.00,2.15,6.30
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20 3.50,7.20,10.50,10.10 (తెలుగు 3డి) 1.20,6.50 (హిందీ 3డి) 10.20 (హిందీ 2డి) 10.30,2.45,4.30
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 12.00 3.35,7.15,10.55 (తెలుగు 3D) 11.00,2.50,6.40,10.30
జిపిఆర్ - కూకట్‌పల్లి 9.00 12.00,12.30,3.35,7.15,7.45,10.50 (తెలుగు 3డి) 9.15,7.30,11.05
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 8.50 9.00,10.00,10.15,10.20,10.30, 12.2012.30,1.40,1.45,2.00,3.45, 3.504.00,7.15,7.20,7.30,7.35 10.45,10.50,11.00,11.00
GLOBAL CINEMAS LLP